
1963
1963
వాల్టా ప్రొడక్షన్స్
పరువు-ప్రతిష్ఠ
కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్: మానాపురం అప్పారావు
నిర్మాత: జూపూడి వెంకటేశ్వర్రావు
ఆంధ్ర, సీడెడ్, నైజాం: వాణీ రిలీజ్

తారాగణం

ఎస్. టి. రామారావు * గుమ్మడి * రేలంగి

రాజనాల * చలం * సత్యనారాయణ

మిక్కిలినేని * రాజబాబు * కాకరాల

జగ్గారావు * అమరనాథ్ (గెస్టు)

అంజలీదేవి * కన్నాంబ * గిరిజ * ఛాయాదేవి

సుజాత * ఉదయలక్ష్మి * మల్లీశ్వరి

వసుంధర * సూర్యకాంతం (గెస్టు)

పరువు - ప్రతిష్ఠ

* కథా సంగ్రహం *

సుశీల పేరుకు తగ్గట్టు నిజంగా సుశీలే. అంద చందాలకు నిలయం. అన్యాయాన్ని, ఆకతాయితనాన్ని ఎదుర్కోవడంలో ఆమెకు ఆమె సాటి—

రఘు యువకుడు. వివేకవంతుడు, ఉన్నత కుటుంబీకుడే గాక ఉన్నతాశయాలుకూడా కలవాడు. కొంటితనంతో ప్రారంభమయిన వారి పరిచయం త్వరలోనే ప్రేమగా మారుతుంది.

సుశీల కాలేజీ చదువులు - నవ నాగరికతలు నచ్చని అత్త దుర్గమ్మ మేనమామైన పరంధామయ్యకు ఆమెపై ఏరోజుకారోజు కారాలు మిరియాలు నూరిపోస్తుంది. సెలవుల్లో కాశ్మీర్ టూర్ వెళ్తూ సుశీలను కల్సుకోడానికి వెళ్ళిన రఘూను చూసి దుర్గమ్మ గందరగోళం లేవదీస్తుంది. సుశీలపై అపవాదులు వేస్తుంది. వాళ్ళ బాధ పడలేక తన తల్లిని కాపాడుకొనే నిమిత్తం సుశీల ఉద్యోగ ప్రయత్నం చేస్తుంది.

ఉద్యోగం యిచ్చిన నరేందర్ సుశీలను బలవంతం చేయబోతాడు. సుశీల ఫోను చేయగా పోలీసులొస్తారు నరేందర్ తప్పించుకుపోతాడు. అర్ధరాత్రి యింటికి చేరిన సుశీలపై అభాండాలు లేవదీసి ఆమెనింటినుంచి దుర్గమ్మ పరంధామయ్యలు వెళ్ళగొడతారు.

తన బిడ్డకు అన్యాయం చెయ్యొద్దని సుశీల తల్లి ఎంతో బ్రతిమాలుతుంది. ఆ పెనుగులాటలో ప్రమాదానికి లోనై ఆమె మరణిస్తుంది.

ఇల్లులేక, తల్లిలేక దిక్కుమాలినదై ఏకాకిగా పోతూన్న సుశీలను పగపట్టిన నరేందర్ వెంబడిస్తాడు. దారిలో తటస్థించిన రావు బహద్దూర్ ప్రకాశ్ సుశీలను రక్షించి యింటికి తీసుకువెళ్తాడు. నరేందర్ పోలీసులకు చిక్కి జైలుపాలౌతాడు.

సుశీల మంచితనంవల్ల ప్రకాశ్ భార్య పార్వతియొక్క ఆదరణ పొంది ఆ యింటిలో అందరి తలలో నాలుకలా ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుంది. అకస్మాత్తుగా రఘూ ఒకనాడు ఆ యింటికి రావడం చూసి సుశీల ఆశ్చర్యపోతుంది. రఘూ ఆ యింటి బిడ్డేనని తెలిసి అతనిలో తన భావిజీవితం అనుమానాస్పదమనుకుంటుంది. అడుగడుగునా అతనికి కనుమరుగై తిరుగుతుంది. కాని ఒకరోజున అతని కంటబడక తప్పిందికాదు. ఇద్దరూ కల్సుకుంటారు. ఒకరి మనసొకరు తెలుసుకొంటారు. మందు సాకుతో సుశీలను బైటకు రప్పించి కోవెలలో భగవంతుని యెదుట రఘూ ఆమెను అగ్ని సాక్షిగా వివాహం చేసుకుంటాడు. కాని వారి వివాహ విషయం ఆ యింట్లో ఎవరికి తెలియదు.

రఘు స్నేహితుడు వెంకట్ హాస్పటల్‌లో పేషెంటుగా చేరి లేడీ డాక్టరు కరుణను ఆకర్షించి ప్రేమించి చివరకామెను భార్యగా పొందకలుగుతాడు.

రఘు పై చదువులకై విదేశాలకు వెళ్తాడు. సుశీల గర్భవతిగా బైట పడుతుంది. సుశీల గతికి కారకుడెవరో చెప్పమని పార్వతి ప్రకాశ్‌లు నిగ్గతీసి అడుగుతారు. సుశీల నిజం బైటపెడుతుంది. రఘూయే తన కడుపులోని శిశువునకు తండ్రీ అని చెపుతుంది. ప్రకాశ్ దంపతులు ఆమె మాటవిని అదరిపడతారు. సుశీల తమ ఆస్తికాశపడి అబద్ధాలాడుతుందని అపోహ పడతారు. అంతలో జైలు నుండి విడుదలై బైటపడిన నరేందర్ అక్కడకు వచ్చి సుశీల తన

భార్య అని తననుండి తప్పించుకు తిరుగుతూందని చెప్తాడు. సుశీల కాదని ఎంత వేడుకున్నా వినకుండా ప్రకాశ్ నరేందర్ వెంట సుశీలను పంపివేస్తాడు.

సుశీలను ఈడ్చుకుంటూ పోతూన్న నరేందర్‌ను డ్రైవరు సాంబయ్య ఎదుర్కొంటాడు. వారి పెనుగులాటలో సుశీల తప్పించుకుపోతుంది. వెళ్ళివెళ్ళి ఒకచోట స్పృహతప్పి పడిపోతూంది. ఆ త్రోవలో పోతూన్న లేడీ డాక్టర్ కరుణ సుశీలను రక్షిస్తుంది. ఆమె దురవస్థకు జాలిపడి తన హాస్పటల్లో నర్సుగా చేర్పిస్తుంది. సుశీల అక్కడే మగబిడ్డను కంటుంది. ఓ రోజున నరేందర్ అక్కడకు కూడా వచ్చి సుశీల తన భార్య అని గొడవ చేయగా సుశీల రాత్రికి రాత్రే అక్కడనుండి బిడ్డతోసహా వెళ్ళిపోతుంది.

చదువు ముగించుకువచ్చిన రఘు సుశీల గతి తెల్సుకొని ఎంతో బాధపడతాడు. దారిలో కారులో తన భర్తను చూచి సుశీల ప్రకాశ్ ఇంటికి వస్తుంది రఘూను కల్సుకుందామని. ఆమె వచ్చేసరికి రఘు ఇంట్లో లేడు. ప్రకాశ్ సుశీలను చూచి మండిపడి రఘూకు మరో పెళ్ళయిందన్నీ, ఆశ వదలుకోమని చెప్పి ఆమెను వెళ్ళగొడతాడు. మానసిక వ్యథను తట్టుకోలేక రఘూ ఓనాడు తల్లిదండ్రులతో తాను సుశీలను రహస్యంగా పెళ్లి చేసుకున్నట్లు సుశీల యొక్క గర్భస్థ శిశువు తమ ప్రేమ ఫలమేనని చెప్పుకుంటాడు. సుశీలకోసం తిరిగి తిరిగి నిరాశచెంది తన ఆవేదనను మరిచేటందుకు క్రమస్య త్రాగుడుకు అలవాటు పడతాడు. తమ కన్నబిడ్డకు తామే ద్రోహం చేశామనే పశ్చాత్తాపంతో బెంగపడి పార్వతి మరణిస్తుంది.

సుశీల తన పసివాణ్ణి కరుణ యింటిముందు విడిచిపెడ్తుంది. కరుణ ఆ పసివాని ఏడుపు విని బైటకువచ్చి చూచి సుశీల కొడుకేనని ఆనందపడి లోనికి తీసుకుపోతుంది. ఇదంతా కళ్ళారా చూచిన

సుశీల తృప్తిపడి తన బిడ్డకు రక్షణ దొరికిందని ఆనందించి తానిక జీవించడం అనవసరమని భావించి ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నిస్తుంది. కాని అనాథ శరణాలయం నిర్వాహకురాలు శాంతమ్మ ఆమెను ఆత్మహత్యనుండి ఆపుచేసి తనతో తీసుకుపోతుంది. అనాథ శరణాలయంలో దిక్కులేని ముక్కుపచ్చలారని పసిపాపల సంరక్షణ చేసుకుంటూ సుశీల అక్కడే స్థిరపడుతుంది.

ఆమె ఉనికి పసికట్టిన నరేందర్ అక్కడికి కూడా రాగా శాంతమ్మ తమ్ముడైన రంగా అతనికి దేహశుద్ధి చేసి సరియైన బుద్ధి చెప్పి పంపిస్తాడు.

ఇరవై సంవత్సరాలు గడచిపోతుంది. ప్రకాశ్ కూడా పరమ పదిస్తాడు. సుశీల బిడ్డ వేణు కరుణ ఇంట్లో పెరిగి పెద్దవాడై విద్యావంతుడై బారిష్టరు కావడానికి విదేశాలు వెళ్తాడు. రఘు హృదయం భగ్న ప్రేమతో ఆరనిచితిలా ఇంకా రగులుతూనే వుంది. నరేందర్ సుశీలకోసం పగబట్టిన త్రాచుపాములా వెన్నాడుతూనే వున్నాడు.

రఘు సుశీలలు మళ్ళీ కల్సుకుంటారా?

నరేందర్ కక్ష ఏ రూపం తీసుకుంటుంది?

వేణు జన్మ రహస్యం రహస్యంగానే ఉండిపోతుందా

వివరాలు వెండితెరపై చూడండి

పాడినవారు: ఘంటసాల - సుశీల

రచన: ఆరుద్ర.



❋

పాట 1.

రఘు : విను విను విను - నినువదలను
నిరాశ చేయకు

సుశీల : నడు నడు నడు, నా దారిని విడు
చిరాకు చేయకు

రఘు : వలచి నేను వెంటబడితే అదో నేరమా
పిలిచి నీకు బానిసనైతే యింతకోపమా

సుశీల : పిలువకనే పేరంటానికి తయారౌదువా ?
చిలిపితనం ఆపి మనసు చిత్తగించవా ॥విను॥

రఘు : అనాదిగా ఆడవారు యిదే మోస్తరు
అలకతోనె కాలమంతా వృధా చేతురు

సుశీల : అలా అలిగి హృదయము ఏమో తెలిసికొందురు
అకతాయికుర్రాడైతే ఆగమందురు. ॥విను॥

రఘు : మనసంతా తెలుపుటకలసే మరీలోకువా
చెంతచేరి బాసలు నీతో చేయనీయవా

సుశీల : చెంతచేరి తెలుపకపోతే వూహ తెలియదా
ఎంతదూరమైనా మనసు నీకుచేరువా.

పాడినవారు: సుశీల

రచన: రాజశ్రీ



❋

పాట ౭.

సుశీల : ప్రభుగిరిధారీ... ... ...
ప్రభుగిరిధారి శౌరీ రావయా
నను కరుణించి వరములీయా రావయా
ప్రభో-రావయా ॥ప్రభుగిరిధారీ॥

దారీతెన్నూ తెలియని నన్నూ
ఈదరిచేర్చితి వెందులకయ్యా
ఏగతి నా కథ సాగింతువయ్యా
యదువర శుభకరదేవా ॥ప్రభుగిరిధారీ॥

కలగా చెలిమి - దూరమయేనా
కలలే నిజమై నెరవేరేనా
నీవే శరణిక ఏదెటులైనా
మురహర శ్రీధర దేవా ॥ప్రభుగిరిధారీ॥

గోవర్ధనగిరి గోటిని నిలిపి
గోకులశోకము తీర్చినదేవా
నీపదదాసిని కాపాడలేవా
నగధర - మాధవ - దేవా!... ॥ప్రభు గిరిధారీ॥

పాడినవారు : ఘంటసాల - సుశీల

రచన : శ్రీ శ్రీ



❊

పాట 3.

రఘు : ఆ మబ్బు తెరలలోన దాగుంది చందమామ
ఈ సిగ్గు పొరలలోన బాగుంది సత్యభామ
ఏమంది సత్యభామ
సుశీల : ఏమందో ఏమోగాని - పరిహాసాలే చాలునంది
శ్రీవారిని అయిదారడుగుల దూరాన ఆగమంది
దూరాన ఆగమంది
రఘు : ఈగాలి వూయెలా - ఊగించు పయ్యెద
ఊరించే సైగలతోనే - ఏమంది తీయగా
సుశీల : పరువాల తొందర - నెలరాజు ముందర
మరియాదా - కాదని కాదా పలికింది చల్లగా
పలికింది మెల్లగా ॥ఆ మబ్బు॥
రఘు : సిగలోని పువ్వులు - చిలికించి నవ్వులూ
మనకోసం - యే సందేశం - అందించె ప్రేయసీ
సుశీల : ఆనందసీమలా - అనురాగ డోలలా
కలకలం తేలి పోరీ - ఆడాలి హాయిగా అన్నాయి తీయగా
ఇద్దరూ : ఆ మబ్బు తెరలే తొలగీ - ఆడింది చందమామ
ప్రేమికుల హృదయం తెలిసీ - పాడింది చందమామ
పాడింది చందమామ.

పాడినవారు : ఘంటసాల

రచన : రాజశ్రీ



❋

పాట 5.

ఇలా ఇలా జీవితం
పోతే పోనీ యీ క్షణం
స్వర్గమను – నరకమనూ
ఏది ఏమనూ ... ... ॥ఇలా ఇలా॥

త్రాగుతావు ఎందుకంది లోకం
బ్రతుకుతావు ఎందుకంది హృదయం
లోకానికి–హృదయానికి–నా ప్రేమే సమాధానం
॥ఇలా ఇలా॥

కనులనుండి చెలియ దూరమైనా
మనసులోని ఆమె రూపు తొలగునా
ఉందిలే – తెలుసుకో – బాధలో సుఖం ... ... ॥ఇలా ఇలా॥

మనసు పగిలి జీవితమే బరువైతే
మనసు గెలుచుకున్నవారు కరువైతే
బ్రతుకెందుకు – బ్రతుకెందుకు
నీ ఆశలెందుకు ! ... ... ॥ఇలా ఇలా॥

పాడినవారు : సుశీల

రచన: సి. నారాయణరెడ్డి



❋

పాట 6.

సుశీల : కనులుండి చూడలేను
గళముండి పాడలేను
మనసుండి మంటలందే
చిన్నకైన నోచుకోను... ... ॥కనులుండి॥

కాలము పామై కరచెనే - నా
దైవము నన్నే మరచెనే
చిగురించే జీవితమే
పొగచూరి పోయెనే... ... ... ॥కనులుండి॥

కన్నీటిజల్లు వెలిసెనా
హరివిల్లులోన విరిసెనా
కనరేమి - నాస్వామి
మునుముందు నిలిచినా... ... ॥కనులుండి॥

రసజీవనమ్ము నీది
విషజాతకమ్ము నాది
ఇకనైన గతముమరచి
సుఖియించుమో ప్రియా! ॥కనులుండి॥

పాడినవారు : సుశీల

రచన: శ్రీ. శ్రీ!



❋

పాట 7.

సుశీల : ఆ మబ్బుతెరలలోన
దాగుంది చందమామ
అంతులేని చీకటిలోన
ఆరింది నాటిప్రేమ
ఏముంది జీవితాన

పగబూనె లోకము
మిగిలేను శోకము
వేధించే విధితోపోరి
వేసారిపోయితి–నేనోడిపోయితి ॥ఆ మబ్బు॥

పతియెంతో దూరమై – బ్రతుకంతా భారమై
తనయుని దరిజేరగలేక – చలియించె నామతి
కనుపించదేగతి ॥ఆ మబ్బు॥

పాడినవారు : సుశీల

(మహా భాగవతం)

❋

పాట 18

మ॥ అల వైకుంఠపురంబులో నగరిలో ఆమూల సౌధంబు దా
పల మందార వనాంతరామృత సరఃప్రాంతేందు కాంతోపలో
త్పల పర్యంక రమావినోదియగు అపన్నప్రసన్నుండు వి
హ్వల నాగేంద్రము పాహి పాహి యన కుయ్యాలించి
సంరంభియై.



❋

-: సాంకేతిక వర్గం :-

మాటలు : సముద్రాల (జూనియర్)
పాటలు : శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, నారాయణరెడ్డి, రాజశ్రీ
కెమెరా : కమల్ ఘోష్
సంగీతం : పెండ్యాల
కళ : రాజేంద్రకుమార్ B. A.
మేకప్ : హరిబాబు, నాగేశ్వరరావు, భద్రయ్య, మధు
నృత్యం : పసుమర్తి, వెంపటి సత్యం, వెంపటి చిన సత్యం
ప్రాసెసింగ్ : ఎన్. రంగనాథన్
కూర్పు : బి. గోపాలరావు
సౌండ్ : మాటలు : జె. సూర్యనారాయణ (వీనస్ స్టూడియో)
పాటలు & రీ-రికార్డింగ్ : జీవా (అరుణాచలం స్టూడియో)
పబ్లిసిటి : స్టూడియో శర్మ T. V. S. & స్టూడియో రూప్‌కళా
ప్రెస్ పబ్లిసిటి : తారక
పబ్లిసిటీ ఇన్‌చార్జ్ : త్యాగరాజు, బి. బలరామరెడ్డి
ప్రొడక్షన్ కంట్రోలర్ : పి. వి. గోపాలకృష్ణ
ఆఫీస్ మేనేజర్ : బి. సత్యనారాయణమూర్తి
సెట్టింగ్స్ : వి. చెంగయ్య & పెయింటింగ్స్ ... మాణిక్యం
స్టిల్సు : సత్యం (జైహింద్ స్టూడియో)

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం : నిర్మాత :

మానాపురం అప్పారావు జూపూడి వెంకటేశ్వరరావు

-: స హా య కు లు :-

దర్శకత్వం : రాజశ్రీ - త్యాగరాజు - శ్రీరా

రచన : రాజశ్రీ

సంగీతం : శ్రీరామ్

కెమెరా : జె. సత్యనారాయణ

కళ : సి. నిరంజన్

కూర్పు : కె. నాగేశ్వరరావు - జగదీశ్

కెమెరా : A.R.K. మూర్తి, N.R.K. మూర్తి R. నాగేశ్వరరావు

సౌండ్ : పి. బాలకృష్ణ, మహేంద్రన్, సుబ్రమణి, లిల్లీగాడ్

దుస్తులు : రాజు

పెయింటింగ్ : పళమలై

ఎలక్ట్రిక్ : మాణిక్యం, తంగివేలు

ప్రొడక్షన్ : ఎస్. సి. హెచ్. కృష్ణారావు

ప్రొడక్షన్ బాయిస్ : పి. గురవయ్య నాయుడు, గోకర్ణం, అబద్దాలు

స్టూడియో :

వీనస్ - వాహిని - నెప్ట్యూన్

—వాణీ రిలీజ్

వాణీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ వారి రాబోవు చిత్రాలు

రవీంద్ర ఆర్టు థియేటర్స్

లక్షాధికారి

రామారావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ.

దర్శకుడు : వి. మధుసూదనరావు

నిర్మాతలు : తమ్మారెడ్డి & డి. వి. కె. రెడ్డి

సింధూర్ పిక్చర్స్

చిత్తూర్ రాణీ పద్మిని

వైజయంతిమాల, శివాజీ గణేశన్

రఘురామ్ ఫిలింస్

కలవారి కోడలు

రామారావు, కృష్ణకుమారి

జగపతివారి

నెం. 3

నాగేశ్వరరావు, బి. సరోజాదేవి

కమలేంద్ర ప్రెస్. హనుమాన్ పేట, విజయవాడ-2